క్లుప్తంగా

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



ఆంజనేయస్వామి విగ్రహం

పోరుమామిళ్ల : పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన ఆలయంలో గురువారం ఉదయం శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు వైభవంగా జరిగాయి. స్వామి శివరామానంద సరస్వతి ఈ ప్రతిష్టను నిర్వహించారు. 3 రోజులుగా పూజా కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు చేశారు. ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఆయనను ఆలయ అధ్యక్షులు గాజులపల్లె శ్రీనివాసులు ఆహ్వానించారు. ఎమ్మెల్సీ వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు రాళ్లపల్లె నరసింహులు, సుబ్బారావు, రాజీవ్‌బాష, మస్తాన్ తదితరులు ఉన్నారు. ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొని, భక్తులకు తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన వితరణ చేశారు.

టాపర్‌కు అభినందనలు



వెంకటసాయిని అభినందిస్తున్న ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు

కలసపాడు : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 592 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన తెల్లపాడు గ్రామానికి చెందిన శిరిగిరి వెంకటసాయిని బుధవారం తెల్లపాడు గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తెల్లపాడు గ్రామానికి చెందిన శిరిగిరి వెంకటరమణ, లక్ష్మి దంపతుల కుమారుడైన వెంకటసాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ గ్రామానికి మంచిపేరు తీసుకురావడం అభినందనీయమని ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులు డి.పోలిరెడ్డి, పి.రమణారెడ్డి, పి.రామకృష్ణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసాయికి కెరీర్ గైడెన్స్ అందించి బహుమతితో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పి.వీరనారాయణరెడ్డి, గ్రామ పెద్దలు డి.నారాయణరెడ్డి, బి.చిన్నపుల్లారెడ్డి, కె.పుల్లయ్య, వీరయ్య పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతి

అట్లూరు : మండలంలోని సోమేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పెరుగు గంగరాజు పదవ తరగతి పరీక్షల్లో 541 మార్కులు సాధించాడు. పేద విద్యార్థి అయిన గంగరాజుకు అదే పాఠశాలలో భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పట్టెం వెంకటసుబ్బారెడ్డి రూ.10 వేలు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. విద్యార్థి గంగరాజుకు తండ్రి లేకపోయినప్పటికీ తల్లి సహకారంతో మంచి మార్కులు సాధించడంతో ఆ విద్యార్థి ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సాహకం కింద తన జీతంలో నుంచి రూ.10 వేలు నగదును గంగరాజుకు అందజేసినట్లు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

వాటర్ కూలర్ వితరణ



వాటర్ కూలర్‌తో పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : మండల పరిధి నరసింహాపురం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ ఆలయానికి పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరెడ్డి సుజాత తృతీయ వర్ధంతి సందర్భంగా వాటర్ కూలర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి సుజాత ఫౌండేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రూ.49 వేలతో వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి కుమారులు పోరెడ్డి సందీప్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వార్డు సచివాలయాల కన్వీనర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, బొల్లవరం ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గోనా ప్రభాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దశెట్టిపల్లె బాబు, రంగారెడ్డి, ఆలయ ధర్మకర్త నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం

కాశినాయన : మండలంలోని ఓబుళాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమానికి కడప నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చల్లావీరరాఘవరెడ్డి తన తల్లి చల్లాపద్మావతి ప్రథమ వర్ధంతి సందర్భంగా రూ.లక్ష విరాళం అందజేసి ఆమె శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంచానికే పరిమితమైన వారి కోసం ప్రత్యేక గది నిర్మాణానికి ఈ మొత్తాన్ని ఉపయోగించాలని వీరరాఘవరెడ్డి తెలిపారు. చిన్న వయస్సులోనే సేవాశ్రమాన్ని నిర్మించి అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్న రామకృష్ణారెడ్డికి అభినందనలు తెలియజేశారు.

గేమ్ యాప్ ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఇండియన్ మైథాలజీ ఆధారంగా రూపొందించిన ఎన్విరో గేమ్ యాప్‌ను రూపకర్త కాశీవరపు నరసింహాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇంజినీరింగ్ చదివానని, గేమ్ డిజైన్‌పై ఆసక్తితో ఈ గేమ్‌ను రూపొందించానని తెలిపారు. ప్లేస్టోర్‌లో ఈ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కవులు జింకా సుబ్రహ్మణ్యం, కాశీవరపు వెంకటసుబ్బయ్య, రామారావు పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



రవీంద్రహైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం



ప్రణతి



విజయ్‌చరణ్



అభినవ్



ప్రసూన



మహాలక్ష్మి



ధాత్రి

ప్రొద్దుటూరు కల్చరల్: పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు సోమవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనపరచి ఉత్తమ మార్కులు సాధించారు.

- వసంతపేటలోని సరోజిని హైస్కూల్ విద్యార్థిని ఆర్‌వీఎస్ ప్రణతి 596 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ అభినందించారు.
- స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఎస్.అభినవ్ 597, డి.శాన్వి, సి.శాన్వి 596, నిహారిక 595 మార్కులు సాధించారు. 590కు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారని ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు. వీరిని ఏజీఎంతో పాటు కో ఆర్డినేటర్ మురళి, ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, ఇన్‌చార్జీలు సుధాకర్, నాగేంద్ర, వినయ్, వరలక్ష్మి అభినందించారు.
- జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు విజయ్‌చరణ్ 594, అఫ్రీన్ 592 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల వ్యవస్థాపకుడు గురుదేవ్‌రామిరెడ్డి, కరస్పాండెంట్ అమర్‌నాథరెడ్డి అభినందించారు.
- మిట్టమడి వీధిలోని రవీంద్ర హైస్కూల్ విద్యార్థులు టి.వాసుదేవరెడ్డి 594, రాంచరణ్, నిఖిల్ 591 మార్కులు సాధించారు. 64 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 43 మంది 500 పైగా మార్కులు పొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్‌లు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, పల్లేటి విష్ణుకుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌వలి, బాలపవన్, పుష్పరాణి అభినందించారు.
- స్థానిక గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ప్రసూన 580, సంజయ్ చరణ్ 574 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకుడు శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి అభినందించారు.
- స్థానిక ఆదిత్య హైస్కూల్ విద్యార్థులు ధాత్రి 591, చతురిమ 588, హర్షిత, సిరిచందన, సూర్యాంజలి 587 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ మోహన్‌రావు, ప్రిన్సిపాల్ ప్రభాకరరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి అభినందించారు.
- గోపీకృష్ణ హైస్కూల్ విద్యార్థులు మహాలక్ష్మి 589, సాకేత్ రఘురామ్ 587, అప్సానా 580, కళ్యాణ్ 578 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ కృష్ణప్రదీప్, ప్రిన్సిపాల్ గంగయ్య అభినందించారు.
- స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థులు పూజిత 594, పరీక్షిత్ 593, సందేశ్, కార్తీక్ 591, పవిత్ర, రామతరుణి 590 మార్కులు సాధించారు. ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శివవీరన్న, భాను, హుసేన్‌లు విద్యార్థులను అభినందించారు.

భగవద్గీత శిక్షణ తరగతులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక లైటుపాళెం సెంటర్‌లోని కైవల్య సత్సంగ్ ఎంవీఎస్ ధ్యానకేంద్రంలో ఈ నెల 26 నుంచి మే 26 వరకు ఉచితంగా చిన్నారులకు భగవద్గీత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ కైవల్య తీర్థస్వామి ఆధ్వర్యంలో రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 వరకు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. రెండవ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు ఈ శిక్షణ పొందవచ్చని, శిక్షణ అనంతరం భగవద్గీత పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు.

డీలర్‌పై ఫిర్యాదు

ప్రొద్దుటూరు : కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్‌లోని 143 రేషన్ షాపు డీలర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సాయినాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. డీలర్ రెండు నెలల చక్కెరను పంచకుండా కొంత మందికి అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. బుధవారం ఉదయం ఓ వ్యక్తి 20 కేజీల చక్కెరను సంచిలో తీసుకెళుతుండగా అతన్ని ప్రశ్నించగా డీలర్ దగ్గర తీసుకున్నానని చెప్పాడని తెలిపారు. డీలర్‌పై విచారణ చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నాగరాజు, ప్రతాప్, చిన్న, వెంకటసుబ్బయ్య, మస్తాన్‌బీ ఉన్నారు.

ఫొటో స్టూడియో నిర్వాహకుడిపై దాడి

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని అమృతానగర్‌లో ఫొటో స్టూడియో నిర్వాహకుడు నాగరాజుపై రేషన్ డీలర్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. బాధితుడు తెలిపిన మేరకు.. నాగరాజు అమృతానగర్‌లో నివాసం ఉంటూ అదే ప్రాంతంలో ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. స్థానిక డీలర్ చాలా మందికి చెక్కర ఇవ్వకపోవడంతో వామపక్ష నాయకులతో కలిసి నాగరాజు బుధవారం సాయంత్రం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. తర్వాత అతను అమృతానగర్‌లోని తన స్టూడియోకు వెళ్లిపోయాడు. అధికారులకు ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేని రేషన్ డీలర్ షేక్ రెహానా, అమె భర్త నిజాముద్దీన్‌లు స్టూడియో వద్దకు వచ్చి నాగరాజుపై దాడి చేశారు. వారి దాడిలో గాయపడిన నాగరాజును చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. దాడి చేసే క్రమంలో స్టూడియోలోని కంప్యూటర్, అద్దాలు, ఇతర సామగ్రి ధ్వంసమైంది. ఈ మేరకు అతను బుధవారం రాత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

విజేతలకు బహుమతులు

మైదుకూరు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ గ్రాండ్ టెస్ట్‌లో విజేతలకు నగదు బహుమతులను అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో గత నెల 28 నుంచి కళాశాలలో నిర్వహించిన ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

తిరుమలకు పాదయాత్ర

రాజుపాళెం : రాజుపాళెం నుంచి 150 మంది భక్తులు బుధవారం తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు. అంతకు ముందు వారు కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు చేశారు.

జగన్‌తోనే పేదల అభ్యున్నతి సాధ్యం



బి.కోడూరు : టమటంవారిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



కాశినాయన : ఉప్పలూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదిత్యరెడ్డి

బి.కోడూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని టమటంవారిపల్లె, తువ్వపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేలు నియోజకవర్గంపై ఎనలేని ప్రేమ చూపారని, అందుకు నిదర్శనమే ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.1400 కోట్లు వెచ్చించి అనేక పథకాలు, పనుల ద్వారా ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. బి.కోడూరు మండలానికి వరప్రసాదిని అయిన లోయర్ సగిలేరు ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేశారన్నారు. ప్రత్యేక చొరవతో బద్వేలు నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాటు గోపవరం వద్ద సెంచురీ పానెల్స్ పరిశ్రమను ఏర్పాటు చేసి సుమారు 3 వేల మందికి యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. తెలుగుంగ నుంచి లోయర్ సగిలేరు ప్రాజెక్టు ద్వారా మండలంలోని అన్ని ఆయకట్టు చెరువులకు నీటిని అందించేందుకు ప్రత్యేక జీవో తీసుకువచ్చి బి.కోడూరు మండల రైతాంగాన్ని వ్యవసాయ పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, మాజీ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యోగానందరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తారవిప్రకాష్‌రెడ్డి, యువ నాయకులు గిరిప్రణీత్‌రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సిద్ధేశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, గంగరెడ్డి, వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.

మంచి చేశాం.. ఆదరించండి

కాశినాయన : ప్రతి ఒక్కరికీ మంచి జరిగేలా చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఉప్పలూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పంగాగురివిరెడ్డి, పి.సి.వెంటరెడ్డి, పాపిరెడ్డి, రమణారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



బద్వేలు అర్బన్ : కొత్తచెరువులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల :మహిళకు కరపత్రం ఇస్తున్న అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి

బద్వేలు అర్బన్ : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని వీరప్పల్లి పంచాయతీలో గల కొత్తచెరువు, ఆనంద్‌నగర్, రామాంజనేయనగర్, వెంకటాద్రినగర్ ఎస్టీకాలనీలలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయలసుధాకర్‌రెడ్డితో కలిసి ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదని, నేడు మన జగనన్న ప్రభుత్వంలో అటువంటి పరిస్థితికి తావు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరంశశిధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు అనూష, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, రవికుమార్‌రెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

పోరుమామిళ్ల : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త ఎస్.విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కవలకుంట్ల, తోకలపల్లె, దాసరిపల్లె, బుచ్చంపల్లె, వడ్డెపాలెం గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ ప్రచారంలో కవలకుంట్ల సర్పంచ్ చిలుకూరి సావిత్రి, మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, మాజీసర్పంచ్ తమటం గురివిరెడ్డి, పోరుమామిళ్ల ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, తోకలపల్లె నాయకుడు కాటసాని వెంకటరెడ్డి, నాయకులు రమణారెడ్డి, నారాయణ, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను మళ్లీ సీఎం చేద్దాం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని దొరసానిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. వైఎస్సార్ పెన్షన్ కానుకను అవ్వాతాత, దివ్యాంగులు, వితంతువులకు ప్రతినెల ఒకటో తేదీనే ఇంటి వద్దకు వలంటీర్లు అందించారన్నారు. మీకు, మీ కుటుంబానికి మేలు జరిగింటే మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

ప్రొద్దుటూరు మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన గోపిరెడ్డి వంశీధర్‌రెడ్డితోపాటు ఆయన వర్గీయులు బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్వతమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, కొత్తపేట జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

28న ఎంపీతో కలసి బండి ఇంటికి వస్తాం

వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకుడు బండి విజయభాస్కర్‌రెడ్డి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బిజీ ఉన్న కారణంగా కార్యక్రమానికి రాలేకపోయారని, ఈనెల 28న స్వయంగా ఎంపీతోపాటు తాను బండి విజయభాస్కర్‌రెడ్డి ఇంటికి వస్తామని తెలిపారు. బండి పార్టీలో చేరడంతో శంకరాపురం నుంచి దొరసానిపల్లె వరకు టీడీపీకి నాయకులు, కార్యకర్తలు కరువేనని, వరదరాజులరెడ్డి కూలీలను పెట్టుకోవాల్సి వస్తుందేమోనని చెప్పారు. పార్టీలో చేరిన అనంతరం బండి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా పరిసర గ్రామాల ప్రజలు తమ కుటుంబాన్ని ఆదరిస్తూ వస్తున్నారన్నారు. టీడీపీలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇవ్వకుండా మోసం చేసినందుకే తాను టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్, బండి సానారెడ్డి, బాలసుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు మాజీ సర్పంచ్ పార్వతమ్మ ఇంటికి వెళ్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి వర్గీయులతో మాట్లాడారు. అక్కడి నుంచి బండి విజయభాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు.

మైదుకూరులో ముమ్మర ప్రచారం



ఖాజీపేట : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి



చాపాడు : తిమ్మాయపల్లెలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నాగిరెడ్డి



మైదుకూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని 12వ వార్డులో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయినాథపురంలోని మసీదు వెనుక వీధుల్లో వారు ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాల వివరాలున్న కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా, శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేద్దామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, నాయబ్ రసూల్, గౌస్ పీర్, ట్రాక్టర్ గౌస్, గౌస్, కిరణ్మయి, పాలూరు భారతి, షౌకత్, గోశెట్టి రామచంద్ర, బ్యాటరీ ఖాదర్, ఖలీల్, సొద్దల సురేష్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, పఠాన్ చాంద్‌బాషా, విశ్వనాథ ఆచారి, పాశం సురేష్, తప్పెట పుల్లయ్య, పిల్లి నాగయ్య, దాదాపీర్, పాపయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట ఆపద్బాంధవుడు

ఖాజీపేట : కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పేదలు ఎంతో ఇబ్బందులు పడేవారని, అలాంటి సమయంలో కూడా సంక్షేమ ఫలాలు అందించి పేదల పాలిట ఆపద్బాంధవుడిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి అన్నారు. ఖాజీపేట మేజర్ పంచాయతీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటరును కలుస్తూ ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్ధిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు డీఎల్ శ్రీనివాసులరెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, పుల్లూరు పంచాయతీ ఉపాధ్యక్షులు హఫీజుల్లా, అంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డితోపాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు గుర్తించుకోండి.. ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని.. ఆ పథకాలను ప్రజలు గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లె, తిమ్మాయపల్లె, రామదాసుపురం గ్రామాలలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, మాధవరెడ్డి, అజమతుల్లా, శ్రీను ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నాగిరెడ్డి కార్యకర్తలతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాను గుర్తు ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యేగా శెట్టిపల్లె రఘురామిరెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్షుమయ్య, జడ్పీటీసీ శాంతురాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, పీవీ రమణారెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పల్లవోలు ప్రసాద్, నక్కలదిన్నె రమణారెడ్డి, సిద్దారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గంగులయ్య, బండి పుల్లయ్య, లక్ష్మిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జేష్టాది రవికుమార్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయంత్రానికే సొంత గూటికి



సొంతగూటికి చేరిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : ప్రలోభ పెట్టి టీడీపీ వారు తమ పార్టీలో చేర్చుకుంటున్నా.. గంటల వ్యవధిలోనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరుతున్నారు. మైదుకూరు పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన జాఫర్, రెహమాన్ అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను మంగళవారం ఉదయం టీడీపీ నాయకులు తమ పార్టీలో చేర్చుకున్నారు. విషయం తెలియడంతో వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి వారితో మాట్లాడారు. తాము వెళ్లలేదని బలవతంగా తీసుకెళ్లి కండువాలు వేయించారని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చెప్పారు. అదే రోజు సాయంత్రం మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో జాఫర్, రెహమాన్ స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్ కుటుంబంతోనే ముస్లింల అభివృద్ధి

రాష్ట్రంలో వైఎస్ కుటుంబంతోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు పట్టణంలోని 14వ వార్డులో బుధవారం 70 ముస్లిం కుటుంబాలు టీడీపీ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశారని తెలిపారు. దానివల్ల ఎంతో మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ముస్లింలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక 36వ వార్డులో మహిళా నాయకురాలు బుజ్జమ్మ ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారు బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బంగారు మునిరెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.